గోలకొండ పత్రిక

103524

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 | హైదరాబాదు-దక్కన్. | REGISTERED No M 2185

సంపుటము ౧ { ప్రభవ సంవత్సర భాద్రపద శు॥ ౧౧ బుధవారము. (౭ సెప్టెంబరు ౧౯౨౭) } సంచిక ౬౮

తలిదండ్రుల కర్తవ్యము

(కటంగూరి నారసింహారెడ్డిగారు)

బాలుడవివేకి, మూర్ఖుడు, అవినీతుడు, విద్యాగంధ శూన్యుడు. యుక్తాయుక్త విచక్షణాజ్ఞాన రహితుడు, అవినయుడు, తెలివితేటలు లేనివాడు, దాంభికుడు, దురభ్యాసములు గలవాడు, ప్రాపంచిక జ్ఞాన శూన్యుడు, ధర్మాధర్మముల నెరుగడు, అజ్ఞాని. దుర్గుణములన్నియు ప్రపంచమునం గల్గు తప్పులన్నియు వానియందే యున్నవనుకొనుడు. కాని ఇందు తప్పెవరిది? బాలునిదా! వాడు పుట్టినప్పుడే యీ దుర్గుణములన్నియు వెంటదెచ్చినాడా? లేక జన్మించిన తరువాత యీ దుర్గుణములు నేర్చుకొనెనా?

బాలుడు దుర్వర్తన గలవాడయ్యెనని తప్పంతయు తలిదండ్రులది. బాలుడు నిర్దోషి, బాలుని చెడు నడవడికి తలిదండ్రులే బాధ్యులు. తలిదండ్రులే కారకులు. పార్సీ భాషయందొక కవీశ్వరుడిట్లు పలికియున్నాడు.

„గుందరం ఆజాగుందరం బరేనేద్‌జా ఆబాదాం"

గంగానది పవిత్రమైన సముద్రమునందు ప్రవహించి, పవిత్రమగు స్థలములందు ప్రవహించుటచే నా జలము పవిత్రమైనది. విత్తొకటియు చెట్టొకటియు నుండునా? జనని జనకులు ఘనవిచారయుక్తులైన పుత్రులు నుండినాడగుదురు. తలిదండ్రుల గుణములే పుత్రుల కలవడును.

ఒక్కొక్కసారి సజ్జనుడైన తండ్రికి దుర్గుణుడగు బాలుడు గలుగవచ్చును. అట్టివి గలుగుచుండుట మన మనుదినము చూచుచున్నాము. పుణ్యాత్ములు పవిత్రుల వంశములలో, దుష్టులైనవారు గలిగి ప్రవర్తించుట చూచుచున్నాము. ఇట్టులు జరుగుటకు కారణమేమి? విత్తొకటి వేసిన చెట్టొకటి మొలకెత్తెనేల? ప్రకృతి ధర్మమునకు విరుద్ధముగా జరుగనేల? ఇట్టుల జరుగుటకు కారణము లేకపోలేదు. ప్రపంచములో, సజ్జనులుగా నెన్నబడు మనుజులలో లోపములు లేవా? ఎంత పరిపూర్ణులైనను, ఎన్ని సద్గుణములు గలవారైనను, మానవుని యందొకటి రెండు లోపములుండక మానవు. తప్పుచేయుట మనుష్య స్వభావము. సద్గుణములు గలవారి యందు కొన్ని లోపములున్న యెడల గణింపబడవు. కాని ప్రతి మనుష్యుని యందు తప్పులుండునను మాట మాత్రము సత్యము. కబీరు దాసుగారిట్లు పలికియున్నారు.

„[illegible]
దిల్ దర్యాప్త [illegible]"

మంచి గుణముల నవలంబించుట కష్టము గాని, చెడ్డగుణముల నేర్చుకొనుట సులభము. బాలుడు ప్రపంచములోనికి వచ్చినప్పుడు మంచి గుణములు గాని, చెడ్డ గుణములు గాని, నేర్చుకొని వచ్చియుండడు. మంచి గుణములన్న నేవియో, చెడ్డ గుణములన్న నేవియో వానికి తెలిసియుండదు. ఏ గుణములను నేర్చుకొనినను ఇచటికి వచ్చిన తరువాతనే వానికి అలవడును. మార్గము చూపించువారు లేకపోయిరేని, చెడ్డగుణములను నేర్చుకొనుట సులభము. కావున, చెడ్డ గుణములను నేర్చుకొనకుండ తలిదండ్రులు తగిన శ్రద్ధ వహించక పోయినచో, వాడు తలిదండ్రులలోనున్న చెడ్డ గుణములను గ్రహించును. చెడ్డ గుణములను మాత్రము నేర్చుకొనును. అట్టిచో సజ్జనుడగు తండ్రికి దుర్గుణుడగు బాలుడు గలిగెనని ఏమి యాశ్చర్యము? ప్రపంచ సృష్టికి, తండ్రి బ్రహ్మదేవుడు కాక; బాలుడు నిర్దోషి, నిజముగా విచారించి చూచిన, బాలుడు నిర్దోషి. తప్పంతయు జననీ జనకులదే. బాలుడు సుశిక్ష పొందక, వాడు నిరర్థకుడగును. జనని జనకులే నిందార్హులు.

మనుష్యుడెవడు, మనస్సునందు తన యిష్టము వచ్చిన టుల మార్చవచ్చును. తండ్రి మంచి నడవడిలను నేర్పవలెను. లేక చిక్కు పెట్టుకొనుటయేయగును. పిల్లలకు తగినట్టుల నేర్పవచ్చును. పెరిగినచో మార్చుట కష్టము. ఏ మొక్కను చిన్నతనమున వంచిన వంగును గాని పెద్దదైన తరువాత వంగదు. దాని యందు వివేకముగా కార్యము పూర్తియగునట్లు బాలుని మనస్సు మంచి మార్గములందు నడిపించిన, బాలుని చిత్తము చంచలము. పిల్లలకు మంచి నడవడిలను చిన్నతనమందే నేర్పుకొనగలవారు కావున బాలుని సహవాసము చేయునట్లు చేయుటగాని పెద్దవారుగా చేయుటగాని తల్లిదండ్రుల స్వాధీనములోనే యున్నది. మంచి సంఘములకు తగినట్లు చేసిన కుమారుడు ప్రజలకు ఉపయోగపడును. బాలుడు సత్ప్రవర్తనుడయ్యెనేని తలిదండ్రులకే గొప్పతనము కీర్తి జనని జనకులు జగద్విఖ్యాతులగుదురు. బాలునిచే పూజింపబడదగిన వారగుదురు.

మూడు దేశము నుద్ధరించగలవారు బాలురు. తలిదండ్రులకు కీర్తిని దెచ్చిపెట్టగలవారు బాలురు. మహమ్మద్ ప్రవక్తయు ఇస్లాము సిద్ధాంతము అలౌకికమైనది అని పలికియున్నారు. ఆ కారణమున పుత్రుని దోషములన్నియు తండ్రిపై నడ్డును. కావున తగిన శ్రద్ధ వహించి, బాలునకు సరియగు మార్గము చూపించి, మంచి పెద్దజేయుట తలిదండ్రుల కర్తవ్యము. తల్లి విద్యావతియై యుండవలెను. బాలుని విద్య శిక్షణ యింటియందే మొదలగును. తల్లియొద్ద మంచి గుణము లలవరించు కొనిన తరువాత పెద్ద నాగరికుడగును. స్త్రీలకు విద్యనేర్పుట ముఖ్యము. బాలునకు యుక్తవయస్సు వచ్చిన పిమ్మట, విద్యాదానము గలవానిగా జేయుటయును, మంచి గుణములను నేర్పించుటయును తలిదండ్రుల కర్తవ్యము.

బాలునికి విద్య నేర్పించుట తలిదండ్రుల ముఖ్య కర్తవ్యము

బాలుని యందు దుర్గుణములున్న విద్యావానిని సరిజేయును. బాలుడెంత మూర్ఖుడైనను, విద్య వానిని సన్మార్గగామిగా జేయును.

సీ॥ విద్యయొసగును వినయంబు వినయమువలన
బడయును పాత్రత పాత్రతవలన ధనము

ధనము కలవను సర్వంబు కావలెను
సైహికాముష్మికము లుండవలెనను ఘనము

బాలుడు గొప్ప సంపన్నుడు కాకపోవచ్చును, దరిద్రుడై యుండును గాక, [illegible] విద్య గలిగిన వాడై యుండును గాక. ఇతర యోగ్యతలున్నను విద్యలేనిచో శోభించ నేరడు. మన పూర్వులిట్లు పలికియున్నారు.

శ్లో॥ రూపయౌవన సంపన్నాః
విశాలకుల సంభవాః
విద్యాహీనా న శోభంతే
నిర్గంధాః కింశుకా యథా

అందుచే ప్రతివారును తమ బాలురకు ఉన్నత విద్య చెప్పించుట ముఖ్యము. జనులు కొందరు, పుత్రులకు విద్య చెప్పించుట యటుంచి, స్వయముగా వారైనను నేర్చుకొనవలసిన పలుకుల నెరుంగుటయే. నేర్చుకొన వలసిన ప్రోద్బలము నిచ్చుచున్నారు. ,,మన రాజకీయ భాషయగు, ఉర్దూ ముక్కలు నేర్చుకొనిన చాలదా! పెద్దపెద్ద విద్యలు మన కేటికి?” అని తమ పుత్రులతో బలుకుచుందురు. బాలు నకు విద్యయందభిలాష యుండినను, తండ్రి మాట వినక పోవునో ,,ఇప్పటి కలియుగపు పుత్రు లట్టి వినయవిధేయతలుండవు. చెప్పిన మాట వినరు” అని బాలునిపై లేని నిందమోపు చుందురు. మరింత ముదిరిన చో పుత్రునకు చదువు చెప్పించుట యనవసరము. మరి కేమేమి చెప్పుదుమనుచు కలియుగపు పుత్రులను వట్టినిందలపాలు చేసి తండ్రులు మాటు మాటి కిట్లు పలుకుదురు [illegible] లేదా!

పాలకు స్వాద్యత్వ [illegible] గలిగినట్లు తలి దండ్రులు [illegible] [illegible] మన పూర్వులిట్లు పలికియున్నారు.

శ్లో॥ మాతా శత్రుః పితా వైరీ
యేన బాలో న పాఠితః
న శోభతే సభామధ్యే
హంసమధ్యే బకో యథా.

,,విద్య నేర్చుకొనుట వలన లాభమేమి? ధన మున్న వారికంత విద్య నేర్చుకొన్న వారు దానిప్పకై యుండుట లేదా! ధనమున్న తరువాత, ఇక విద్యయెందుకు?” అను మూఢప్రశ్నలింకను మనదేశీయు లడుగుట మానలేదు. మనుష్యున కాహార మెందుకు? జీవించుట కొరకే కదా! శరీరమున కాహార మెటువంటిదో, ఆత్మకు విద్య యటువంటిది. ఆహారము శరీరమును బలపరచును, విద్య ఆత్మను వికసింప జేయును.

శ్లో॥ విద్వత్త్వంచ నృపత్వంచ
నైవ తుల్యం కదాచన
స్వదేశే పూజ్యతే రాజా
విద్వాన్ సర్వత్ర పూజ్యతే.

విద్యావిహీనుడైన [illegible] మరొక గ్రామమునకు పోయినచో [illegible] [illegible] ఆ మరొక దేశమునకు పోయి [illegible] విద్వాంసుడు నిర్ధనుడైనను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సన్మానించ బడును

శ్లో॥ నక్షత్రభూషణం చంద్రః
నారీణాం భూషణం పతిః
పృథ్వీ చ భూషణం రాజా
విద్యా సర్వస్య భూషణం.

విద్య నేర్చుకొనుట వలన గలుగు లాభము లివి యని చూపించుట కష్టము. విద్య యొక్క ఘనత నేర్చుకొనిన వాడే యెరుంగును.

బాలుని సోమరివానిగా జేయుట యెప్పటికిని మంచిది కాదు. పూర్వులు సంపాదించిన యాస్తి యుండుగాక. మితిలేని యైశ్వర్యముండు బాలుని యొక్క రిపై యాధారపడి యుండునట్లు చేయ గూడదు. స్వశక్తివలన ధనము సంపాదించి జీవించునట్లు చేయుట మంచిది. లేనిచో నిజమైన జీవిత మాతడెరుంగ నేరడు. సుఖముగా జీవించు నలవాటు గలవాడగును. ఆకారణముచే సుఖముయొక్క సౌఖ్యము నెరుగనేరడు. కష్టమన్న నేమియో తెలియని వాడగుటచే సుఖమునే కష్టముగా భావించును. ప్రపంచజ్ఞానము లేనివాడగును. మరియు చేయుటకేమియు లేక పోవుటచే చెడుమార్గ

[illegible] ప్రోత్సాహించుటయును. దురాచారమును [illegible] ధర్మశాస్త్రమును [illegible] [illegible] కష్టములు [illegible] విషయమున [illegible] పాశ్చాత్యుల యుదార గుణములు గైకొని వారివిధమున ప్రవర్తించుట మేలు.

బాలునకు యుక్తవయస్సు వచ్చిన పిమ్మట జనకు జనకు లాతని విషయమున పెక్కుసగా జోక్యము కలి గించుకొనకుండుట మంచిది. ముఖ్యముగా వివాహ విషయమున బాలునకు సంపూర్ణ స్వాతంత్ర్య మివ్వవల యును. కొందరు తలిదండ్రులు తమ బాలురను తమకు (తలిదండ్రులకు) యిష్టము వచ్చిన బాలికను వివాహ మాడుమని ప్రోత్సాహము సేయుచుందురు. వరదక్షిణ పెక్కువగా నిచ్చువారగుట చేతనో, మేనరిక మగుట చేతనో, గొప్పవారింటి బాలికయగుట చేతనో, బా లుని కాతని యిష్టమునకు వ్యతిరేకముగా వివాహ మును జేయుచున్నారు. ఇటుల జేయుటకు పశు వృత్తి గాని, విద్యాబుద్ధులు నేర్చి మానవులు జేయు పని గాదు. యుక్తవయస్సు వచ్చినంతనే, తలిదండ్రులు బాలుని, మిత్రునిగా భావింపవలయును మన పూర్వు లిటుల బలికి యున్నారు.

శ్లో॥ లాలయేత్ పంచవర్షాణి
దశవర్షాణి తాడయేత్
ప్రాప్తేతు షోడశేవర్షే
పుత్రే మిత్రవదాచరేత్

సామాన్యముగా మరియొక విషయమును, పుత్రు నకును తలిదండ్రులకును అభిప్రాయ భేదములు గలు గుచున్నది. జనకుని వృత్తియే సుతుడు నవలంబించవల యునా? జనకుడు ద్యోగస్థుడయిన పుత్రుడును ఉద్యో గము జేయ వలసినదేనా? తండ్రి వైద్యుడయిన సుతుడు కూడ వైద్యుడు గావలసిన దేనా? ఒకనికి వైద్యము నం దభిరుచి యుండును మరియొకని కుద్యోగము జేయ వలయునని యుండును. ఒకనికి ప్రకృతి శాస్త్ర ములు నేర్చుకొనవలయునను కోరిక యుండును. మరియొకనికి అర్థశాస్త్రమునందు రుచి యుండును. ఒకని తెలివి తేటలు వ్యాపారము నుపయోగము నకు వచ్చునవియై యుండును మరియొకనికి దేశ సేవజేయ వలయునని యుండును ఒకనికి కవిత్వమునం దభిరుచియుండవచ్చును, మరియొకనికి గాన విద్య యందు. ఒక్కొక్కని కొక్కొక్క శాస్త్రమునం దభిరు చియుండును. ఒకశాస్త్రమునం దభిరుచియున్న వాని కింకొక శాస్త్రము నేర్ప బ్రయత్నించిన, వాని యొదా లిని కన్నటికిని సాధింప్రము గలుగ నేరదు. తండ్రి జేయు వృత్తి సుతున కిష్టము లేనిచో యాతనిని వేరొ క వృత్తియందు ప్రవేశపెట్టుట మంచిది. బలిమిని తండ్రి వృత్తియందే ప్రవేశ పెట్టినచో, ఎన్నటికిని అతడందు సఫలత నొంద నేరడు. ఈ కారణమున ఎవరికి జేతయందెక్కువ యభిరుచి యుండునో, యా వృత్తి యవలంబించ నిచ్చుట మంచిది. పెద్దలా! బా లునకు యుక్తవయస్సు వచ్చి జ్ఞాన సంపన్నుడైన పిమ్మట అన్ని విషయములందును సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చు

స్వప్నముల వింతలు, వినోదములు

[స్వతంత్ర కవిగారు]

మరణానంతరము కొందరు పితృలు తమ తమ ప్రియ వారసుల స్వప్నములో కనబడుట చాలా మంది అనుభవములో నున్నది. అట్టి స్వప్నములు విషాద పరి స్థితుల గురించి యుండిన పితరుల తృప్తిపరచిన [శ్రాద్ధాదులచే] మరల వారు గానరారు. వారే మహా వైభవ దశలోనుండి నట్టుల గలబడిన మనల ననుగ్ర హించ వచ్చి యుందురని తలచి సంతసింతు కొంద ము. చనిపోయిన వారు తలచిన మాత్రాన చీకటి గదిలో తూర్పుని ఆహ్వానించిన కొందరికి కనబడి వారి వారి యభిమతము అట్టి „మీడియము”ల ద్వారా వెల్లడించు చుండుట ఇటీవల పరిశోధనల వలన ఎంద రో కనుగొని యున్నారు కాని, పితృలోక వాసులు స్వప్నములో కనబడు చుండుట అనాదిగ వినుచు న్నారము. శ్రీ మదాంధ్ర భారతము అరణ్య పర్వము అ ఉలో „ద్వైత వనంబునందలి మృగ సమూహము ధర్మరాజు స్వప్నమందు వచ్చి తమ దుఃఖంబు చెప్పు టు” అను శీర్షికలో

సీ॥ ద్వైత వనంబున ధర్మజు డొకనాడు
నిద్రింపగా తద్వనేచరంబు
లగునట్టి మృగజాతులన్నియు గలలో,
వచ్చి కన్నులనశ్రువు రాలగ।
దన్మొరలింగించి యాతని తోడ నిట్లను
ధర్మాత్మ మీరు నిత్యంబుగడిగ
చంపంగ చంపంగ సమసియున్నాము
శిష్టములయ్యె నిప్పుడు స్వల్పకులంబు।
తెమ బీజమాత్రము చిక్కియిట్లు మనకు
చున్న వారము మీరింక నొందుకడకు।
వరిగి మముగావరే కరుణార్ద్ర బుద్ధి
ననిన నట్ల కాకని వారి కభయమిచ్చి॥

మృగజాతుల ప్రేమములే కలలో గన్పించుచుం డ, యిక కామ్యము లెన్నియో పెట్టుకొని అకాల మరణంబు నొందినవారు కలలో గనబడుట సమంజస ముగానే యున్నది.

శ్రీ మహ్యాగవతే శిఖామణియగు శ్రీ శ్రీ బమ్మె ర పోతనామాత్యుడు, మొదలుకొని, అతనికి పూర్వ మున్న వారును, వెనుక వచ్చినవారును అగు ఆంధ్ర మహా కవులందరు, వారివారి యుపాసన దేవత స్వప్న ములో కనబడి గ్రంథము రచించుమని ఆజ్ఞ యిచ్చి నందునచేతనే, వారు గ్రంథ రచనకు బూనంగిరని వారి వారి గ్రంథములలో చెప్పుకొనుచునే చెప్పుకొని యుం డుట సాధారణముగా చూచుచునే యున్నారము. దీనినిబట్టి, మొదటనో, కావ్యములేమి, ప్రబంధములేమి వ్రాయ బూనకొన్న, తమ స్వప్నములో యిచ్చబడిన సందేశ మిట్టిదియని చెప్పుకొను చుండు టాచారమై యున్నది కాని [illegible] కవికి వట్టి భగవ త్కటాక్షమే వచ్చి యుండెనే [illegible] గ్రంథములు [illegible] ముగా [illegible] కొన్ని ప్రబంధ మిట్టి సందేశముకొన్న వారి మాటల చెప్పుడో బాగు పడి యుండెడిది

స్వప్నములో కలుగు వింతలు వినోదముల కంతి మేలేదు. స్వప్న ప్రపంచమునకు „డ్రీంలాండు” అని పేరు. కవికల్పనల కాధారమైన మండలము (Poetic region) కనుకనే ఒక్క క్షణములో పక్షి వలెను మరొక్క క్షణములో రాజుగా అనుభవింతు ము. వెంటనే బిచ్చగాడుగా అగుదుము. ఒకానొక ప్పుడు పర్వతాగ్రములలో ప్రాప్తించిన ఆనందమును గాను, మరొక్కతడవ పెద్ద పట్టణములలో తిరుగుచు న్నట్టుల కలపడుదు. కలలు పడుచున్నంత కాలము అస్పష్టముగాను ప్రతిక్షణము మారుచుండునది గాను, మబ్బుగాను, వివరములేక నుండును. కలలో చనిపో యిన వారు బ్రతికి నట్టులను, బ్రతికి యుండువారు చనిపోయినట్టులను చూతుము. ఒకప్పుడు పెద్ద కొం డ కనపడును చూచిచూచి అదిపెద్ద జ్వాలగా మండుచుండును. వీటన్నిటిని పట్టి చూచిన స్వప్నా వస్థలో కర్త, కర్మ (subject and object) ఒక్కటిగా ప్రత్యక్షముగా నుండును. చూచువాడు న్నూ, చూడబడు వస్తువు రెండును కనపడును. ఇతే కా, కలను సంబంధించిన భూత, భవిష్యత్, వర్తమానములు, స్వప్న కారణములతో ఒకేతూరి గోచర మగును.

వేదాంతములో స్వప్న విచారము

కలల తత్వమెట్లు విచారించినను, తుదకు [illegible] గి తిరిగి వేదాంత విచారము లోనికి దిగవలెను. [illegible] మరియులేను ఇలలో కొందరికి „వేదాంత” మను పేరు విన్న మాత్రానే వెగటు బుద్ధి వైమనస్యము కలుగును. ప్రత్యక్ష ప్రమాణములైన స్వప్న ఫల సి ద్ధాంతము నెందరో ప్రాసిద్ధి ఎనము చూచుచున్నా ము. గాని, వాటిలో వివరించిన శుభా శుభ ఫలితము లు మనకొక్క స్వప్న ఫలములను పరిశోధింప ఆ వాటి విషయములో గల నమ్మిక బుద్ధి తగ్గిపోవుచు, స్వప్నములయొక్క తత్వము ప్రత్యక్ష శా[illegible] శోధనకు కతీతమైన విషయము అటువంటి విషయము „జ్ఞాన చక్షువు” నకు గాని, చక్కగా గ్రహింపలేము [illegible] అట్టి భౌతిక [illegible] పరిశోధనలను వేదాంత శాస్త్రవేత్త పరమావధి [illegible] సాక్ష్య చెప్ప గలము. ఎందరో పాశ్చాత్య దేశ తత్వ శాస్త్రజ్ఞులు, [illegible] కొట్టు మిన్నగు మహామహులు స్వప్న విషయ ముగా చేసిన వాదోపవాదములు, భారత మాత [illegible] స్వామి రామతీర్థులవారి వేదాంత ఉపన్యాసములను పాటించి [illegible] క్రింద వివరించిన స్వా మిగారి వివరణచే తెలియగలము.

వేదాంతములో జాగ్రత్, స్వప్న, సుషుప్తి అను మూడవస్థలు మూడు గలవు. ఈ యవస్థాత్రయ ములు చక్కగా బోధింపబడిన వానిలో నొకటైన ఒ క్కటి యుదాహరణముగ గొని వివరింతము.

సారస్వతమందిరము

శ్రీనాథ మహాకవి చెఱసాల

దోమా వేంకటస్వామి గుప్తగారు (శతావధానులు)

ఉ॥ ఓకవిసార్వభౌమ! లసదూర్జితనిర్మల కీర్తివైభవా
స్తోకమహత్త్వమానిత! విశుద్ధవియత్తటినీప్రవాహ సు
శ్రీకవితావిలాస! యమరేంద్రసమాన సుఖానుభావ! నీ
కా కనులంగనందగని కట్టిడికానిలు వంటికష్టముల్

సీ॥ ధరణీపదత్తముక్తాహార భూషిత
కంఠమా యిది? యొండఁగాలుచుండె
సకలాంధ్రదేశ రాజ కిరీటరంజిత
పదములా యివి? చెందెబంధనంబు,
వీరభద్రారెడ్డి విభుకరస్పృష్టహ
స్తములివా? వెదురుఘాతంబునూనె,
కనకాభిషేక రంగ ద్గౌరవముగన్న
తనువిదా? వీఁపునఁ దాల్చెగుంపు,

గీ॥ రేయనక పవలనక యర్థిప్రతాన
మునకు దానముల్ చేసి విభునకుఁ జెప్పి
చేయఁ జేసిన నీవంటి శివమణికి
పరమకష్టకారాగార వాసమకట

ఉ॥ బంగరుడోలలున్, బయిడిపాలకులున్, దపనీయపాత్రలు
న్బొంగెడికయ్యలున్, బయనముల్ జరుపన్ దిననీకుఁ గూర్చి,
ద్దిగ్గన మహాయశంబు నిలఁగాంచె మహారసికుండు రెడ్డి, రా
ట్పుంగవుఁ, డింక నోట వచియింపఁగ రానటువంటి బాధలన్
గ్రుంగఁగఁ జేసి చిన్నఁ జెఱఁ గూల్చె మహారసికుండు వల్లి, రా
ట్పుంగవుఁ డున్ మహాయశము భూమిని బూనె నిరంతరంబుగన్.

సీ॥ గౌడడిండిమభట్ట గజసింహముగ నిన్ను
సింగమ్ము బోన నుంచినవిధంబు
రెడ్డిరాజన్యమానిత విలసన్మణిదీప్తు
మణిమసిగుడ్డలో మాటుకరణి
రాజాధిరాజోగ్ర రమణీయు నిన్ను భూ
మిథ్యానుపవనిఁ జేర్చియోంచినట్లు
మారవైరిధ్యాన మహితుని నిన్ను మరహా
హీనితీర్థమున ముంచితేనిడినగతిని

గీ॥ రెడ్డిరాజెడ్డితనమూని యుల్లమునర
వంతకనికరమూనక యుక్కటా చెఱ
సాలనువసింపఁ జేసిన చరితవినఁగఁ
జాలువారెవ్వరో కవిసార్వభౌమ

సీ॥ విశ్రవిరామము లేక వేశ్యలఁ జేరిన
మిటిఁడవన్న నునీకు వెలితియేమి?
కాముదీనము కానఁ జేని గ్రంథములంకి
తమిడితన్న నునీకుఁ దక్కువేమి?
జ్ఞానముండియు భవిష్యత్తెంచలేదని
తొకలాడిన నీకు లోపమేమి?
నీపాండితిఁ గవకనికొక్కరెడ్డి పతిచెఱ
లోనిడ నీకవమానమేమి?

గీ॥ పుట్టినది యాదిజీవంబు పోవువఱకు
సత్కవిత్వలోకమున నిచ్ఛావిహార
ముంబొనర్చి దేవకవితో మొగ్గరమ్ము
సలుపనేగిన నీకన్నఁ జతురులెవరు

శా॥ నీనేర్పర్థసమార్జనార్థముగ నే నీవూని యున్నన్ యశ
స్థానంబై తగు ప్రాజ్యరాజ్యమును సంస్థాపించి యేయుండవే?
కానీ! నీవటు సేయ, కావ్యకవిమార్గంబూని, యున్నతాంతకో
ఛానైర్మల్యసుకీర్తిఁ గూర్చితివి, కత్యంభోజ సూర్యోదయా.

ఉ॥ జారుఁడవంచు దూఱిరి విచారణచేయని వారుకొంద, ఱా
దూఱులనేమిలాభమగుఁ దోరముగా హరిభక్తిమార్గవి
స్తారశుభత్వదీయ కృతితత్వముగాంచిన వారు భూచర
జ్జారుఁడవంద్రొ ముక్తవనితామణి జారుఁడవంద్రొ నిన్నొగిన్

మ॥ కవితావిద్యయె విద్య, యల్లకవితావిద్యాత్తసత్కారమం
జెవిశేషంబగు గౌరవంబు, కవితావిద్యార్కప్రస్థానార్జిత
ద్రవిణం బేధనమంచు జీవితము సర్వంబుంగ విత్వప్రయు
క్తవిధానంబున వెచ్చపెట్టితి, వహో! ధన్యుండవీవే భువిన్.

మ॥ కవితాలాలనమాన సాంచితుఁడకే కానీ కవిత్వప్రకా
రవిధానంబెఱుఁగంగఁజాల, దితరుల్ భావత్క చారిత్రము
ట్లువచింపం జెఱుపేమి? నీదయినసుశ్లోకంబు నిత్యంబుగా
భువి మింటం గవి సార్వభౌమ! శివపత్ఫుల్లాబ్జభక్తిప్రభా

శా॥ నీజాశైలికి, నీదుకయ్యలకు, నీనిర్వ్యంధ్రశబ్దార్థబం
ధౌదార్యంబునకీవె స్రష్ట, విశేషౌత్పర్యంబు నన్నింట నీ
బో దైవాఱునమర్థులెవ్వరు దెగడెన్ బూమాలికల్ గాంచెదా
నాదంబుల్ కవితానిధీ! కమలనాభామాత్య సత్పుత్రకా.

వివిధ విషయములు

నీలు విగ్రహము సత్యాగ్రహము

ఈ విగ్రహము చెన్నపురిలో గలదు. నీలు గారు సిపాయిల తిరుగుబాటు సందర్భమున ఉత్తర హిందూస్థానములో అనేక ఘోర కృత్యములు చేసినాడని ప్రసిద్ధి. దీనిని పడగొట్టించుటకై తమిళనాడు సత్యాగ్రహులు ప్రయత్నించుచున్నారు. నాయకులగు సుబ్బరాయలుగారును, ముగ్గురు వలంటీరులును, ఆరు మాసములు కఠిన శిక్ష విధింపబడెను. అటు పిమ్మట కొందరు వలంటీరులు విగ్రహమును పాడుచేయ జూచిరి. సత్యాగ్రహము జరుగుచునే యున్నది.

పోలీసువారి 'జులుం'

జైపూరునందు పోలీసువారి 'జులుం' వలన హత్యాకాండము గావించిరి. సాధు ప్రజలు పోలీసు క్వార్టర్సు వెలుపల గుమిగూడిరి. పోలీసువారు తుపాకులు కాల్చిరి. ఇద్దరు చనిపోయిరి. అనేకులకు గాయములు తగిలినవి.

ముస్లిం రాజ్

మన్నూరునందు సయ్యదు మేదు హాసేన్ సా॥ యాజమాన్యమున జరిగినది. అందు మౌలానా సిద్దీకు హాసన్ అన్సారి సా॥ ముసల్మానులు స్వరాజ్యము కొఱకు ప్రయత్నించవలదనియు, ముస్లిం రాజ్యము కొఱకు కృషిసలుపవలయుననియు, ఈ ప్రభుత్వము వారితో సహకారమునిలిపిననే లభించునని యుపన్యసించిరి.

సరోజినీదేవి యుద్బోధ

స్త్రీల సమావేశమునందుపన్యసించుచు సరోజినీ దేవిగారు స్వాతంత్ర్యము, ప్రేమ, న్యాయము, భారతీయుల సంసారమునకు గావలయుననియు, ప్రేమ సందేశము పూర్వ ఋషులు వ్యాపింపచేసిరనియు వాక్రుచ్చిరి.

మైసూరు శిష్యము

కడప జిల్లా బోర్డువారు రాబోవు ప్రతినిధి సభయందు మైసూరు శిష్యము ధనముచే ప్రాథమిక విద్య, సైనిక విద్య, నిర్బంధము చేయవలయుననియు, హిందీ, సంస్కృత భాషలు విద్యావిధానమునందు చేర్చవలయుననియు, అని తీర్మానము ప్రవేశపెట్టెదరు.

సకలత్వాలా గారు

భారత అధికారుల కోరికపైన విదేశ కార్యాలయమువారు పార్లమెంటు సభ్యులగు సక్లత్వాలా గారిని హిందూస్థానమునకు రాకుండ నిషేధించిరి. వీరి కోసరకు ఇండియా పాసుపోర్టు రద్దు చేయబడినది.

నిర్బంధ ప్రాథమికవిద్య

బొంబాయినందు బి. ఏ. వాడ్డియాలో నిర్బంధ ప్రాథమికవిద్య ప్రవేశపెట్టుటకు మూని సపలు కమిటీవారు తీర్మానించిరి. ఇప్పుడు ౬౦ పాఠశాలలు [illegible] రాష్ట్రము [illegible] ప్రవేశపెట్టిరి.

మహాత్ముడు

గాంధీగారు జనవరి ౩ తేది బెంగుళూరునుండి చెన్నపురికి చేరిరి. వారి శ్రీమాన్ శ్రీనివాస అయ్యంగారి గృహము వద్ద నివాసమేర్పరుపబడినది.

"రంగీలా రసూల్"

పార్లమెంటు సభ్యులకు యీ గ్రంథములు ఉచితముగ నొసంగబడినట్లు తెలియుచున్నది.

బెరేలీలో అశాంతి

ఇనట నాలి అల్లకల్లోలముగ నున్నది. సెప్టెంబరు మూడవ తేది ౧౫ గుర్ఖు చంపబడిరి. ఇంకను ౧౫ గురు ఆసుపత్రియందున్నారు. ఎందరికో గాయములు తగిలినవి. పోలీసు వారు కాపలా గాయుచున్నారు.

చెన్నపురి కార్మికుల కార్యాలయము

దీనికి శంకుస్థాపనము చేయుచు మహాత్మాగాంధీగారు కార్మికులు మత్తు పదార్థముల వాడుక నిషేధించవలయునని ప్రబోధించిరి.

మద్రాసు కాంగ్రెసు ప్రెసిడెంటు

సన్మాన సంఘమువారు డాక్టరు అన్సారీ సా॥ ను అధ్యక్షునిగా ఏకగ్రీవముగ నెన్నుకొనిరి.

వస్త్రముల కుపయోగించు శ్రేష్ఠమైన సబ్బు

శ్రీయుత గురుదత్త సింగుగారు

(గోలకొండ పత్రికకు ప్రత్యేకము)

ఒక పరిశుభ్రమైన ఇనుపతొట్టెను, ఒక చీనా గిన్నెను, ఒక చిన్న డబ్బా ౬ అంగుళములు పొడవు, 3 అంగుళములు వెడల్పు, 3 అంగుళములు లోతుగలిగి ఒక ప్రక్క తెఱచబడినదిగా నుండవలెను ఈ మాటిని దగ్గర నుంచుకొనుము.

నువ్వులనూనె [కల్తీకానిది]	౨౦ తులములు
కొబ్బెరనూనె [,,	౨౦ తులములు
కాస్టిక్ సోడా	౨౦ తులములు
నీరు	౮౦ తులములు

[గోధుమ] మైదాపిండి మెషినులో పడిచేయబడినదిడి ఇదచాల మృదువుగా తెల్లగా నుండును. ౨౦ తులములు.

ఈవస్తువులు సిద్ధముగా నుంచుకొని పనిమును

చీనా గిన్నెలో ౮౦ తులముల నీళ్లు పోసుము. దీనిలో ౨౦ తులముల కాస్టిక్ సోడా వేయుము. కఱ్ఱ చంచాతో (తెడ్డుతో) కలిపి బాగుగా కలిపి యుంచుము


ఇనుప తొట్టెలో నువ్వులనూనెను (౨౦ తులములు) కొబ్బెర నూనెను (౨౦ తులములు) రెంటిని పోయుము. దీనిలో ౨౦ తులముల మైదా పిండిని వేసి తెడ్డుతో దీనిని బాగుగా కలుపుము పిమ్మట కాస్టిక్ సోడాతో కలిపిన నీటిని దీనిలో పోయుము. ౨౦ నిముషముల వరకు తెడ్డుతో పిసికి నట్టిని బాగుగా కలుపుచుండుము పిమ్మట దీని నంతయు చిన్న డబ్బాలో వేయుము. ౨౪ గంటలవరకు దాని నట్లే యుంచి పిమ్మట దానిని యుపయోగించుకొనవచ్చును. అనగా వస్త్రములను శుభ్రము చేయుట కుపయోగించుకొనవచ్చు.

నగరములోని గణేశ నవోత్సవములు

(ప్రత్యేక విలేఖరి)

1	విద్యార్థుల సార్వజనిక గణేశోత్సవము	సుల్తాన్ బజారు
2	బాలవిద్యార్థి	,, ,,
3	బాలికా గణేశోత్సవము	,, ,,
4	మెడికల్ [వైద్యవిద్యార్థుల]	,, ,,
5	మార్వాడీ విద్యార్థుల	,, ,,
6	నూతన కిన్నెర సమాజము [ఆంధ్రబాలికలది]	,,
7	శ్రీరామమందిర గణేశోత్సవము,	గౌలిగూడెము
8	బాల గణేశమండలి	,,
9	సార్వజనిక గణేశోత్సవము,	శేషగంజ్ బజారు
10	సన్మిత్రసమాజ ,,	చార్ కమాన్
11	బాల్ కంపని ,,	చందూలాల్ బేల
12	దత్త మందిర	,, లాల్ దర్వాజ సర్కారుగంజ్
13	స్వానంద సామ్రాజ్యము,	షాలిబండ
14	దేశీ వాగ్ గణపత్యుత్సవము,	నాంపల్లి
15	దత్త ప్రసాదిక ,,	బషీర్ గంజ
16	మాణిక్ ప్రసాదిల్ ,,	శిల్లాఖానా
17	లోకికవర్ధని ,,	షాలిబండ
18	ఆనంద ప్రకాశ ,,	,,
19	కర్ణాటక సంఘము ,,	ఇసామియా బజారు
20	కర్ణాటక సమాజ ,,	
21	గజానన భక్త సమాజ ,,	సర్కారుగంజ్
22	కాంభక్త ,,	,,
23	కృష్ణమనోవిలాసిని ,,	రెసిడెన్సీ బజారు
24	పాండురంగ భక్త సమాజ ,,	త్రూపుబజారు
25	సీతారామాంజనేయభక్త సమాజ ,,	గోవముహల్ల
26	శ్రీమయూర భక్త సమాజము,	కిషన్ గంజ్
27	ఆంధ్రభక్త సమాజము	గౌలిగూడెము
28	బాలగజానన మేళా	మహారాజగంజ్
29	కాళికా సర్కారు,	
30	బాలికా గణేశోత్సవము,	మంజీగంజ్
31	గణేశోత్సవము,	సికింద్రాబాదు
32	ఆగ్రివాల్ వైశ్య సభ	చార్ కమాన్
33	హిందూ ఏకవ్యాయామశాల,	,,
34	విఠలవాడా గణేశోత్సవము,	,,
35	ఆంధ్రసార్వజనిక గణేశోత్సవము	రెసిడెన్సీ

మాకు తెలియవచ్చినంతవరకు ఈ సంవత్సరము గణేశోత్సవములను లెక్కించితిమి. ఇంకను నెన్నియో కలవని మాయభిప్రాయము. వీనిలో [12] ఆంధ్రులవి, [3] కర్ణాటకులవి; [1] హిందీ మాతృభాష గలవారిది; మిగిలిన [20] మహారాష్ట్రులవని తెలిసినది. ఈవిషయమున ఆంధ్రసోదరులు మహారాష్ట్రులతో తులతూగుచున్నందుకు సంతోషపడవలెను. ఆంధ్రుల కార్యక్రమములో [3] బాలికలవి!



రహబరెదక్కను యొక్క పొరపాటు

నూతనకాలికమగు 'రహబరెదక్కన్' పత్రిక యొక్క ౩౦ మొహారు సంచికలో, ప్రకటిత వ్యాసమందు "ఫ్రీ ప్రెస్సు" వారి వార్తలని గూర్చి విమర్శించుచు, వరంగల్లునందు కాలేజి తరగతులలో తెలుగు, సంస్కృతము నేర్పు నేర్పాటులు చేయబడలేదను ఫ్రీప్రెస్సు వారి నుల్లేఖించుచు ఈప్రకారము వ్రాయబడి యున్నది.—

ప్రత్యక్షముగ నీవార్త బొత్తిగా నిరపాయమైనదిగా గానవచ్చుచున్నది. కాని సూక్ష్మదృష్టితో జూచినచో దీనిలో ద్వేషభావమును సృష్టించు విషక్రిమి యున్నట్టు స్పష్టము కాగలదు. ఈ [హనుమకొండలో స్థాపింపబడిన] ఇంటర్మీడియేటు కాలేజి ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన దను సంగతి ఫ్రీప్రెస్సు ప్రతినిధికి తెలియదు. ఈ విశ్వవిద్యాలయమున విద్యాభ్యాస సాధనము [జర్యెతాలీం] ఉర్దూభాషయైయున్నది. జిల్లాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధి కోరి కనీసం నెరవేర్చ వీలైన సౌకర్యములు కలుగజేయు నుద్దేశముతో తాత్కాలికముగా ఈ కాలేజి నెలకొల్పబడినది. ఈ కాలేజి ఉస్మానియా యూనివర్సిటికి సంబంధించినది కనుక దీనిలో విద్యాభ్యాస సాధనము ఉస్మానియా విశ్వవిద్యాలయము నందేదియో అదియే ఉండ తీరవలయును. ఇట్టి స్థితిలో ఆంధ్రుల కొరకు సంస్కృతము, తెలుగు నేర్పుటకు ఏర్పాటు చేయబడలేదనుట ఎంతవరకు సరియైనది? దీని యుద్దేశము ప్రజలలోని యొక శాఖయందు ద్వేషభావమునకు పురికొలుపదగు మరలి ప్రాయమును, అసంతృప్తిని కలిగించుట తప్ప మరేమగును."

పై వాక్యములలో ఫ్రీప్రెస్సు ప్రతినిధి యొక్క యుద్దేశమును గూర్చి రహబరెదక్కను పత్రిక ప్రకటించిన భావములను మేము చర్చింపము మాకా కార్యముతో సంబంధము లేదు కాని ఈ పత్రికయొక్క పొరపాటును మాత్రము ప్రకటించుట మా కర్తవ్యమగుచున్నది ఈకాలేజిలో "జర్యెతాలీం" ఉర్దూ అయినంత మాత్రమున "తెనుగు, సంస్కృతము" నేర్పవలసిన పనిలేదని రహబరెదక్కనుయొక్క అభిప్రాయముగా దోచుచున్నది. దీనినిబట్టి జూచినచో ఈ పత్రికకు ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క విధానము Policy సరిగా తెలిసినట్టు కానరాదు. యదార్థమేమనగా మహాఘనత వహించిన మన ప్రభువుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ విధానమున "జర్యెతాలీం" ఉర్దూభాషగా నేర్పాటు చేసియు, "తెనుగు" "మహారాష్ట్రము" "కన్నడము" "సంస్కృతము" మున్నగు భాషలను అధిక భాషలుగా నభ్యసించు నవకాశములను కూడ కల్పించి ఆయా భాషల నేర్పుటకు గొప్ప జీతములిచ్చి విద్వాంసులగు వారిని ఏర్పరచియున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయకాలేజియందు విఖ్యాత పండితులగు రాయప్రోలు సుబ్బారావు గారు ఆంధ్రభాషను బోధించుటకును, శ్రీయుతులు ధారేశ్వర్కర్ బి. ఏ. శ్రీయుత హరిహర శాస్త్రిగార్లను సంస్కృత బోధకులనుగ నియోగించి యున్నారు. కాని వరంగల్లు కాలేజి యందింకను ఈభాషల విషయమున ఉపాధ్యాయుల నియోగింప లేదని తెలియుచున్నది. ఫ్రీప్రెస్సు వార్త ఈ లోపమును మాత్రమే చూపుచున్నది. కాని వరంగల్లు కాలేజిలో తెనుగును సంస్కృతమును "జర్యెతాలీంగా" పెట్టలేదని సూచింప లేదు. రహబరెదక్కనునకు ఈవిషయమున పొరపాటు కలిగినట్లు మాకు స్పష్టముగా గానవచ్చుచున్నందున, ఆ పొరపాటును తొలగింప యత్నించి యున్నాము. మా సమకాలిక పత్రిక యొక్క సంశయము తొలగునుగాక!

యాదవ మహాజన సభ

రాబోవు శనివారమునాడు సిక్కులు గ్రామములోని ఆంజనేయ దేవాలయమున యాదవ సంఘాభివృద్ధిని గూర్చి చర్చించుటకై సభ జరుగును. సంఘాభిమానులు దయచేయ ప్రార్థితులు.

ఇట్లు
గం. శ్రీరాములు
కార్యదర్శి.

స్థానిక వృత్తాంతములు

నాయీలు మద్యపాన నిషేధము

మొహరు ౨౨ వ తేదిన శంకరబాగులో సే॥ కంటి బాలారాం గారి గృహమున భోజనాలనుండెను సుమారు ౩౦౦ నాయీలు వచ్చిరి. నాడు మద్యపానముల లేకుండ భోజనాది సత్కార్యములు జరిగినవి. నాయీలు మద్యపాన నిషేధమునకై పూనుకొనుట సంతోష విషయము.

ప్లేగు

సికింద్రాబాదునందు సెప్టెంబరు ౨౨ వ తేది నుండి ౨౮ వ తేదివరకు ౧౫ గురు వ్యాధిగ్రస్తులయి ౧౪ గురు మరణించిరి. ఇంతవరకు ౧౬-౨౩ గురికి టీకాలు వేయబడినవి

ఉర్దూపఠనాలయము

గౌలిగూడ చమనునొద్దనున్న ఉర్దూగష్టీ కుతుబ్ ఖానా (ఉర్దూసంచార గ్రంథాలయము) పక్షమున గురువారము నాడు ౧౦ గంటలకు నవాబు సదరు యారుజంగు బహదురు నూతన పఠనాలయము స్థాపించెదరు.

ఉ. సెనేటు సభ

ఉస్మానియా యూనివరిసిటి సెనేటు సభ, గత సమావేశమునందు సిండికేటు వారు ప్రవేశ పెట్టిన బడ్జెటును, ఇతర విషయములను సెనేటు వారు విచారించుటకు నిరాకరించిరి నవాబు నాజరు యారుజంగు బహదురు యూనివర్సిటీ చట్టము ననుసరించి సిండికేటు ఎన్నికలు ప్రతి సంవత్సరము జరుగ వలయుననియు, కాని మూడు సంవత్సరముల నుండి వ్యాకోచముగ జరుగుచున్నదనియు, మొదటి తుదకు సిండికేటు దరఖాస్తును విచారించుటకు ఉపసంఘ మేర్పాటు చేయుటకై నిర్ణయింపబడెను. సర్ అమీను జంగు బహాదురు, నవాబు మిర్జాయార్ జంగు బహాదురు దీనికి సభ్యులుగ నున్నారు ఈ సంఘము త్వరలో నూతన ఎన్నికల గూర్చి సూచనలు గావించునని అసోషియేటెడు ప్రెస్ వార్త వలన తెలియుచున్నది

గోవింద నాయకుగారు

వనపర్తి సంస్థానము అవ్వాలు తాలూక్దారులగు వీరు మూడునెలల సెలవు గైకొనుట చే వారి బదులు బిస్మిత్ ఉహసీలాస్‌లగు మహమ్మదు అమానతుల్లా ఖాన్ సా॥ తాత్కాలికముగ నియమింపబడిరి.

కలరా

నగరమునందు సెప్టెంబరు నెల ౩ వ తేది ఒకడు మరణించెను. వ్యాధి ఆరంభము నాటినుండి నేటి గురు వ్యాధిగ్రస్తులయి ౨౮ గురు మరణించిరి

భాషాంతరీకరణ శాఖాధ్యక్షులు

మౌల్వీ మహమ్మదు ఇనాయితుల్లా సా॥ ఉద్యోగ కాల పరిమితి ముగిసిన మరియొక సంవత్సర కాలము ప్రభువుగారు పొడిగించిరి

వకీళ్ల మహాసభ

వకీళ్ల మహాసభ తారీఖులు మార్చినట్లు తెలియు. ౨౭వ అక్టోబరు తారీఖులలో ఈ మహాసభ జరుపబడునట్లు, ఆదినములలో సెలవులు లేవు, జిల్లాల వారికి సెలవు లిప్పించుటకు ఉపాయములు ఉపోద్ఘాత సమావేశము వారు చేసిరి

[illegible] సభ

గత ఆదివారము నాడు [illegible] బహద్దరు [illegible] హైదరాబాదు, సికింద్రాబాదు, బొల్లారము పౌరుల సభ [illegible] జరిగినది. నవాబు మెహదీ నవాజ్ జంగు బహద్దరు మహారాజా బహద్దరు అధ్యక్షత వహించుటకై ఉపపాదించ కొత్వాలు వెంకట రామా రెడ్డిగారు ఆమోదించిరి. అంత మహారాజా గారు లేచి సంక్షిప్తోపన్యాసము గావించిరి. నగరము పౌరులు గుజరాతునకు సహాయము జేయుటకై ముందుకు రావలయుననియు, [illegible] మహానదీ వరదల సందర్భమున భారతదేశము యొక్క అన్ని ప్రాంతముల వారు సహాయము జేసియుండిరనియు, కష్టనష్టము పొందిన గుజరాతు వారికి సహాయపడుట ముఖ్యమని తెలిపి కొన్ని పద్యములు (షేరు) చదివి ఉపన్యాసము ముగించిరి. అంతట దిగువతీర్మానము అంగీకరింప బడినవి

౧. హైదరాబాదు, సికింద్రాబాదు, బొల్లారము పౌరుల యొక్క యీ సభవారు, గుజరాతు, కాఠియవాడు, కచ్, సింధు, ప్రాంతముల యందు వరదల వలన నష్టము కలుగుటచే మిక్కిలి [illegible] తమ సానుభూతి కనబరచుచున్నారు. వారి సహాయార్థము విరాళము ప్రోగుచేయుటకై నిశ్చయించుకొనుచున్నారు

౨. దిగువ పేర్కొనబడిన వారుగల నొక కమిటీ ఇతరుల చేర్చుకొను అధికారములతోను, కార్యనిర్వాహక సభాసభ్యుల నెన్నుకొను అధికారములతోను స్థాపింప బడినది ఈ సహాయనిధి వసూలు చేయవలయును

జనరలు కమిటీ సభ్యుల వివరము:—

మిస్టరు సి. ఛబ్లు లాయనుజోన్సు, నవాబు అక్బరుయారు జంగు బహద్దరు, మిస్టర్ బి. ఎ. కొత్వాలు వెంకట రామా రెడ్డిగారు, మిస్టరు డి. యఫ్ [illegible] రాజా బహద్దరు బన్సీలాలు మోతీలాలు, రాజా ముకుందదాసు భగవాన్దాసు, రా. బ. బన్సీలాలు అబీరుచంద్, రా. బ. వెంకట కృష్ణయ్య, రా. బ. లక్ష్మీనారాయణ రాంగోపాల్, రాజా ధీరు భాగీరథజీ, ఖాన్ బహద్దరు అహమదు అలాదీన్, ఖాన్ బ. ఆర్. ఎ. ఇచ్ఛాపూరియా, ఎ. హెచ్. రహమతుల్లా సా॥ పింగళి వెంకట రామా రెడ్డిగారు, మిస్టర్, ఇ. థామస్, సయ్యదు మహమ్మదు సుల్తాను సా॥ సేటు లార్జీ మేఘ్జీ, పండిత కేశవరావు ఎ. కె. బాబూ ఖాన్ సా॥ ఎ. పన్నాలాలు గారు, జే. రఘునాథమల్ గారు. మిస్టరు డి. డి. అటారియా, చందూలాల్ గారు, గోవిందు శాస్త్రీజీ గారు

మహారాజా బహద్దరు గారు రు ౫౦౦౦ లును, రాజా బన్సీలాలు మోతీలాలుగారు రు ౨౫౦౦, భగవాన్దాసు గులాబ్దాసు గారు, రు ౧౦౦౦, ధీరు భాగీరథజీగారు రు ౧౦౦౦. రా. బ. కృష్ణయ్యగారు రు ౧౦౦౦, నవాబు [illegible] బహద్దరు రు ౧౦౦౦ లు, ఇతరులు యథోచితముగాను విరాళము లిచ్చిరి

భాషాంతరీకరణశాఖ

[illegible]

[illegible] సభ హైదరాబాదు

ప్రస్తుత వారము [illegible] ౧౮ ఆదివారము ౭ [illegible] ౧౩౪౬ ఫ [illegible] ఉస్మానియా [illegible] మందిరము నందు [illegible] సభ యొక్క [illegible] సమావేశము జరుగును.

శ్రీయుత బూర్గుల రామకృష్ణారావు గారు బి. ఏ. ఎల్. ఎల్. బి. సభాధ్యక్షత వహించెదరు.

స్వజాతీయ సోదరులందరును, దేశోన్నతిగోరు ఇతర సంఘముల వారును తప్పక సభకు దయచేయ ప్రార్థన

జనపాల రఘురాం కార్యదర్శి ౨౮-౧౧-౧౩౪౬ ఫ | ఇట్లు విన్నవించు విధేయుడు వేలూరి మయిసయ్య ఉస్మాన్ సాహిమహల్లా నివాసి.

హైకోర్టు [illegible] మాల్కు పరీక్ష

ఈ సంవత్సరము పై పరీక్ష ౧౩౪౭ ఫ దై ౪ వ తేది ఆరంభమగును. దరఖాస్తులు ప్రవేశ రుసుముతో సహా ౧౩౪౭ ఫ [illegible] తేది వరకు పంపవలయును.

సివిలు సర్వీసు పరీక్ష

ఈ పరీక్షకీ సంవత్సరము ౬ గురు విద్యార్థులు ఎన్నుకొన బడిరి.

సిటీ కాలేజి ప్రిన్సిపాలు

సయ్యదు మహమ్మదు అజం సా॥ ను పూర్వపు ప్రిన్సిపాలు గారికివ్వబడుచున్న యింటికిరాయ యిచ్చుటకు అంగీకరింప బడినది వీరికి కిరాయ బా॥ బాకీ తొమ్మిదివేల మొత్తము ఇవ్వబడును.

హైదరాబాదు విద్యా విషయిక మహాసభ

సోమవారమునాడు ఉస్మానియా సర్వకళాశాలయందు పై సభ కార్య నిర్వాహక సభ జరిగినది. నవాబు సదరుయారుజంగు బహద్దరు అధ్యక్షత వహించిరి రాబోవు మహాసభ దీపావళి సెలవులలో జరుపుటకును, ప్రజలలో విద్యాభిమానము కలిగించవలయుననియు అలీగడు, మైసూరు, మొదలగు ఇతర భారతీయ విశ్వవిద్యాలయ పండితుల ఆహ్వానించి వారిచే విద్యా విషయ సమస్యలపై ఉపన్యాసములు చేయింపవలయుననియు తీర్మానింప బడినది.

(మా ప్రత్యేక ప్రతినిధి)

ఉస్మానియా కళాశాలాధ్యక్షులు

ప్రొఫెసరు అబ్దుర్ రహమాను సా॥ మూడు సంవత్సరముల నిమిత్తము శ్రీ నిజాం ప్రభువుగారి [illegible] చిన పిదప వారు సంతసించి ప్రొఫెసరు గారు అధ్యక్ష పదవిలో నుండుటకు ఫర్మాను జారీ చేసిరి. వారు వీరు కళాశాలాభివృద్ధికై చాలా పాటుపడుచున్నారనియు, దానివలన మంచి ఫలితము కలుగునని యు ప్రభువుగారు వ్రాసిరి. ఇంతియకాక ప్రభువుగారు విశ్వ విద్యాలయ కౌన్సిలును [illegible] ఒక సంవత్సరము కొఱకు భాషాంతరీకరణ శాఖ యందే కాని, లేక విశ్వ విద్యాలయము నందే కాని ప్రయోజనము పొందించిన ఉద్యోగ కాలపరిమితి ముగిసిన పిదప నియమించవలయుననియు ప్రభువుగారు ఆజ్ఞాపించి యున్నారు.

(మా ప్ర ప్ర)

సెలవు

ఈ ఆదివారం [illegible] సెలవు [illegible] గారు ఇచ్చుటచే దానికి బదులు ఆదివారం రోజు సెలవు ఇచ్చుటకై ప్రభువుగారు ఆజ్ఞాపించి యున్నారు.

హస్త శిల్పాదుల ప్రదర్శనము

బహుమాన ప్రదానము

ఉత్తమ శరీరమును ప్రదర్శించినందుకు మొదటి బహుమానములన్నీ [illegible] విద్యార్థులలో నిట్టి రఘునాథ పవారు (ఉస్మానియా కాలేజి విద్యార్థి) గారికి లభించినది. ౭ మైలు దూరము పరుగెత్తుటలో నారాయణ [illegible]కర్ అనువారు చిన్నబాలురలో (౫) ఏండ్ల వయస్సుగల [illegible] విద్యార్థికిని బహుమానములు చిక్కినవి ౧౦౦ గజముల పరుగెత్తుటలో దాజీనాంపల్లి అను వారును డిసెంబర్ [illegible] ౨౫ అడుగులు ఎగ ప్రాకుటలో భాస్కర్ కేస్కర్ అను వారును, ౧౦౦ సూర్య నమస్కారములు (దండాలు) తీయుటలో రామచంద్ర దేశ పాండేయును, చిన్న బాలురలో గంగాధర్ గాడ్గీలు అను వారును బహుమానములు పొందిరి

బహుమానముల నందిన వీరందరు అభినందింప దగిన వారు, ఇట్టి ప్రోత్సాహ కార్యముల నొనర్చుచున్న మహారాష్ట్ర సోదరులు ప్రశంసార్హులు. అంధులకు నిట్టి దేశోప యోగ కార్యములగు ప్రదర్శనములు ఏర్పరచియు, శారీరక బలమును గూర్చిన పోటీ పరీక్షలను నిర్ణయించియు చిన్న వయస్సు వారియందు నూతన జీవనము పుట్టించుట అత్యంతావసరము

గౌలిగూడెము రామ మందిరము గణేశోత్సవ సందర్భమున చేయబడిన ప్రదర్శనము నందు ౨౫౦ వస్తువులు వచ్చినవి. ఈ క్రిందివారికి బహుమానము లొసంగ బడినవి

[illegible] గారు పతకము:—[illegible] రావుకో [illegible] వెండి పతకములు.—[illegible] శ్రీమతి పద్మావతిబాయి, యశోదాబాయి [illegible] బాయి చింతోలీకర్, మిస్, జి. [illegible] శ్రీనివాసరావు [illegible], శరణయ్య. ఇతరులకు సర్టిఫికేటు లొసంగబడినవి.

న్యాయస్థాన వార్తలు

[illegible] న్యాయస్థానమున [illegible] అనువానిని పోలీసువారు మోసము నేరముకింద [illegible] తెచ్చిరి విచారణానంతరము [illegible] ౪౨౦ దఫా ప్రకారము [illegible] పాయిల జామీను వ్రాసి యిచ్చుటకై [illegible]ప్పబడెను ఇతడు జుడిషల్ పరీక్షయందు కూడ [illegible] యున్నాడు అందువలన తిరిగి [illegible] వ్రాయబడెను ఆ ప్రకారము [illegible] సనదు తీసికొనిరి

ముత్యాల వర్షము

ఖాటుకేశ్వరమునందు [illegible] అయిదు బార దినముల క్రింద ముత్యాల వర్షము కురిసినది ముత్యాల ఆకారమునందు సజ్జగింజలంతేసి యున్నవి. కారణమేమో శాస్త్రజ్ఞులు విచారించెదరు గాక. ఈ ముత్యముల విలువ తెలియదు. ఇవి విలువగలవియే అయినచో [illegible] ప్రపంచము

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదులో

వినాయక చవితి

(ఒక విలేఖరి)

౧

గత బుధవారమునాడు సాయంత్రము (౬) గంటల వేళ గౌలిగూడెము రామ మందిరమునందు శ్రీ రామచంద్ర నాయక బారిష్టరుగారు "ఇంగ్లాండులోని గృహ జీవనము" అను విషయమును గురించి మనోహరముగ మహా[illegible] ఉపన్యసించిరి. శ్రీమతి అహల్యా బాయిగారు అధ్యక్ష పీఠము నలంకరించిరి. సుమారు ౫౦౦ మంది స్త్రీ పురుషులు గుమిగూడి యుండిరి. బాల బాలికల మేళములు జరిగినవి.

౨

ఆ దినోజు రాత్రి ౯ గంటలవేళ హైదరాబాదు [illegible] సమీపమున కౌలూరాం గారి [illegible]. అగ్రవాల్ నవయువక సభ యొక్క మాన్య రాయ విశ్వేశ్వర నాథ బి. ఏ. ఎల్. ఎల్. బి. గారు అధ్యక్షత వహించిరి. బాలుర ప్రార్థనా గీతముల [illegible] శ్రీ రామచంద్ర నాయక బారిష్టరుగారు, [illegible] సంస్కారమును గూర్చియు, మాడపాటి హనుమంతరావుగారు "గ్రంథాలయోద్యమము"ను గూర్చియు హిందీ భాషయం దుపన్యసించిరి. సుమారు ౨౦౦౦ మంది అగ్రవాలా మహాశయులును మార్వాడీలును వచ్చి యుండిరి. ప్రేక్షకులు [illegible] పండిత కేశవరావు మున్నగు పెద్దలు నలంకరించిరి.

౩

శుక్రవారమునాడు నూతన కన్యాసమాజము [illegible] స్త్రీ పురుషుల కొరకొక సభ ఏర్పరచి (మొదటి రెండు దినములును, తరువాతి రెండు దినములును స్త్రీల కొరకు ప్రత్యేకింపబడి యుండెను). కే. కే. రంగ[illegible] నాయుడు బారిష్టరుగారు [illegible] సమాజము [illegible] నివేదిక ఇంగ్లీషునందు చదివి విని మాడపాటి హనుమంతరావుగారు హిందీ భాషయందు గణపత్యుత్సవ ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించిరి. తరువాత రా॥ బహద్దరు వేంకటరెడ్డిగారి కోరికపైన బారిష్టరు రామచంద్ర నాయకు గారు సమాజమువారి సేవను, మా. హనుమంతరావు గారి సేవ [illegible] విపులముగ ప్రశంసించిరి. [illegible] శ్రీయుత కొత్వాల్ వేంకటరామారెడ్డి గారును తదితర మహాశయులు [illegible] బాలికలు మనోహరములగు గీతములతో [illegible] పల్లవింప [illegible] ఈ బాలికల మేళము [illegible] శ్రీయుత జోషీ [illegible] ఈ సభా కార్యములు జయప్రదముగ జరిగెను. శ్రీ [illegible] వేంకటరామారెడ్డిగారి యొక్కయు శ్రీ కొత్వాలు గారి [illegible] స్త్రీల సభలం[illegible]. అదే వారమునాటి సభలో [illegible] శ్రీమతి మాణిక్యమ్మగారు కార్యదర్శిని గారి కోరికపైన తెనుగున సమాజ చరితమును నివేదికను చదివిరి. సోదరీ మణులుత్సాహముతో కాలము గడిపిరి స్వాగతములు ఆటలు జరిగెను

౪

ఆంధ్ర గణపత్యుత్సవ సంఘమువారు (రెసిడెన్సీ బజారులోని చుడిలాలు తోటలో) ఐదు దినములీ యుత్సవమును జయప్రదముగ జరిపిరి. సంస్కృతాంధ్ర పరీక్ష, వక్తృత్వ పరీక్ష, సంగీత పరీక్షమున్నగు వానిని జరిపి ఆంధ్ర విద్యార్థులకు విద్యార్థినులకు మంచి మంచి బహుమతులొసగిరి. శనివారము నాటి సాయంత్రము నాడే కార్యమునకై శ్రీయుత రంగనాయకులు నాయుడుగారు (బి. ఏ. బి. ఎల్.) సికింద్రాబాదు డిస్ట్రిక్టు సెషన్సు జడ్జిగారు అధ్యక్షత వహించిరి. బహుమానములు శ్రీ నాయుడు గారిచేతుల పంచిపెట్టబడెను. గాన మహాసభ జరుపబడెను. ఆ రాత్రి హరికథయు జరిగినది. నాడు కార్యక్రమమున పాల్గొనిన వారిలో శ్రీయుత ఆలంపల్లి వేంకటరామారావు, మా. హనుమంతరావు గార్లును సంఘాధ్యక్షులగు శ్రీయుత భీమరావు గారును, సంఘ కార్యదర్శియగు శ్రీయుత రాపర్తి హనుమంతరావు గారును ముఖ్యులు. ఈ సంఘమువారు గడచిన ౭ వత్సరముల రిపోర్టును ప్రకటించి పంచిపెట్టిరి. ఈ సందర్భమున ఆంధ్రులందు ఐహిక ఆముష్మిక విద్యలను ప్రోత్సహించుచు అవిశ్రాంతముగ పాటుపడి సభలను జయప్రదములుగ జేసిన గౌరవము పైన చేర్చబడిన అధ్యక్ష కార్యదర్శులకు చెందవలసి యున్నను, సంగీత బహుమానము పొందిన బాలికలలో శ్రీయుత వసుమర్తి సుబ్బారావు పంతులు గారి కుమార్తె ముఖ్యబాలిక. శ్రీ పంతులవారు పూర్వాచార పరాయణులయ్యు బాలికలకు లలిత కళల నేర్పించుచుండుట వారి స్త్రీ విద్యాభిమానమునకు నిదర్శనమై యున్నది.

౫

షంషీరు గంజలోని శ్రీ ప్రసన్న గజానన సంఘమువారు ఎప్పటివలెనే తమ బాలికాపాఠశాలలోని విద్యార్థినులతో మంచి మేళా సిద్ధము చేయించిరి. ఆదివారమునాడు సాయంత్రము ఉపన్యాస సభలు సమావేశ పరుపబడెను. శ్రీయుత సర్వేలు కంట్రాక్టరుగారును, వారి మిత్రులగు శ్రీయుత కేశవ మొదలియార్ బి. ఏ. గారును ఇతర ఆంధ్ర సోదరులను మిగుల ఉత్సాహముతో పాల్గొనిరి. ఈ పాఠశాల ఆంధ్ర సోదరుల వలన జరుపబడుచున్న యొక ఉత్తమ సంస్థ. సంఘమువారిటీవలనే వేయి రూపాయలతో నొక గృహమును పాఠశాల కొరకు కొనియున్నారు. ఇది చాల ఉపయోగకరమగు పని. కార్యకర్తలు, ఇట్టి [illegible] ప్రదేశమున జ్ఞానజ్యోతిని వెలిగించి నందులకు ధన్యులు. శ్రీయుతులు వినాయకరావు బారిష్టరు, మా. హనుమంతరావు మున్నగు వారు ఉత్సవ సభలను వెళ్లి ప్రసంగములు సల్పిరి.

౬

చుడీ బజారులో శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారి వలన నడుపబడుచున్న అద్యుత్తమమగు హిందీ కన్యాపాఠశాలయందు బాలికల వలన గణపత్యుత్సవము మనోహరముగ జరుపబడెను. నగరములోని పలువురు పెద్దలు వెళ్లి ప్రోత్సహించిరి. ఆ పాఠశాలలోని బాలికలకు వచ్చిన మంచి హిందీ ప్రార్థనా గీతములు ఎచ్చటను వినబడవు. శ్రీయుత కృష్ణస్వామి గారి కృషి ఎంతయు ఫలప్రదమగుచున్నది.

గ్రామసమాచారములు

ఖమ్మం మెట్టు

(ఒక విలేఖరి)

క్రొత్తయూరిలో రా॥ శ్రీ॥ నెంపటి సూరయ్య గుమ్మడయ్యగార్ల యింటిపద్ద, ప్రతి సంవత్సరమును జరిగినట్లు బ్ర॥ శ్రీ॥ చేతన భొట్ల రామచంద్ర శాస్త్రి అయ్యగారిచే ఈ సంవత్సర భాద్రపద శు ౯ బుధవారమునుండి, జరుగుచున్నది. శ్రీ విఘ్నేశ్వర నవరాత్రములు. ఆఫీసుపని [illegible] తీరుబాటు కాలమున తమ మిత్ర వర్గము ప్రోత్సహించి శ్రద్ధాయుతులై, ఈ నవరాత్రి దీక్ష యందును, సంగీత సాహిత్య సభలయందును, ఆదర్శకులై. అమితోత్సాహముతో పని చేసిన శ్రీ॥ బ్ర॥ శ్రీ॥ పెండ్యాల యజ్ఞనారాయణ గూడపు మాస్టరు గారును వారి మెచ్చులు [illegible] రైల్వే స్టాపు వారును. [illegible] సంఘము వారును, మంతెనను ప్రశంసనీయులు. ప్రతి సంవత్సరము ఈ మహోత్సవమును ఇట్లే మా గ్రామమున కొనసాగించెదరని సంతోషమున నమ్ముచున్నాము. భగవంతుడు వీరికి తోడ్పడు గాత.

దేశోద్ధారక ఆంధ్ర భాషానిలయము

గౌతమీ ఆశ్రమము, పాల్వంచ సంస్థానము.

ఈ ఆంధ్ర భాషానిలయ ద్వితీయ వార్షికోత్సవము ఆశ్వీజ శు ౧, ౨, తేదీలయందు బ్ర. శ్రీ. వేలూరి శివరామ శాస్త్రులు గారు శతావధానులు గారి అధ్యక్షత క్రింద జరుప బడును. విలాసము చాల తెలియని అందరకు విడివిడిగ ఆహ్వానములు పంపజాలక పోయితిమి. కనుక భాషాభిమానులందరును దీనిని అహ్వాన పత్రికగా దలంచి దయచేయ ప్రార్థితులు.

ఇట్లు
కొత్తపల్లి వేంకట రామలక్ష్మీనారాయణశర్మ
సాధనము కార్యదర్శి.
([illegible])

గ్రంథ స్వీకారము

[illegible] గ్రంథకర్త చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు. ప్రకాశకులు (హాస్య వల్లరి గ్రంథమాల రాజమండ్రి) వెల, ౦-౪-౦

సుప్రసిద్ధ కవీశ్వరులగు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి శైలిని, భావములను, తెలుగని యాంధ్రుడుండడు. ఇందు ఆధునిక కాలమందు హిందూ సంఘములో నుండు లోపములను హాస్యరసోత్పత్తికముగా వెల్లడించినారు. సంఘ సంస్కరణము తీక్ష్ణముగా ఖండించుట వలన నెంత వరకునో కొన్ని వేళలందు పరిహాసముచేత గూడ కొంత కాగలదు. ఈ గ్రంథమును జదువువారు, తప్పక యానంద మొందగలరని తలచెదము. ఆంధ్రమం దిట్టి గ్రంథము లెన్నియో వీరయు నింకను వ్రాయవలసి యున్నవి. ఆంధ్ర భాష యందు పూర్వ కాలమునుండియు హాస్యగ్రంథములు చాల తక్కువ. ఈ గ్రంథమాలవారు ఇట్టి గ్రంథములు నింకను వెల్లడిచేయ గలరని నమ్ముచున్నాము.

చదరంగ వినోదములు

సం [illegible] గ్రంథకర్త, సమ్మెట రంగయ్య నాయుడుగారు (అంగడి, రెసిడెన్సి బజారు హైద్రాబాదు దక్కన్) వెల, ౧-౪-౦

ఆంధ్ర భాషలో బహుశః యిది యొక్కటియే చదరంగమును గురించిన గ్రంథము. ప్రపంచములో సృష్టింపబడిన వినోద ఖేలనములలోనిది యొక్కటియే యుత్తమమైనట్టిది. ఇది మొట్టమొదలు హిందువులచే గనిపట్టబడినదని పాశ్చాత్య పండితులలో నవీనుల సిద్ధాంతము. నామమును బట్టియే యిది తేటపడుచున్నది. భవిష్యత్పురాణములో దీని వర్ణన యున్నదందురు. చతురంగమును గూర్చి యొక సంస్కృత కావ్య మున్నదని మాక్డొనాల్డుగారు తమ సంస్కృత వాఙ్మయ చరిత్రలో వ్రాసియున్నారు. అదెంతైన లక్ష్యమో తెలియదు. ఈ "చతురంగ" పదమునే పార్సీ, అరబీ భాషలలో "షత్రంజ్" అని మార్చిరి. క్రూసేడు యుద్ధములలో యూరోపు ఖండవాసులు ప్రాచ్యులనుండి యీ యాటను నేర్చుకొని పోయిరి. నాటనుండి ఇంగ్లీషు భాషలో దీనినే "చెస్" అని వ్యవహరించుచున్నారు.

ఇట్టి యుత్తమ ఖేలనము విషయమై శ్రీయుత రంగయ్య నాయుడుగారు చిత్రములతో గూడ సుబోధకముగా వ్రాసియున్నారు. ఈ గ్రంథము రెండు భాగములు. మొదటి భాగములో కాయలను పెట్టు త్రిప్పు విధము ఏదేది యెట్లు నడచును, దేనివలన నెంత లాభము మున్నగు ప్రాథమిక విషయములు వ్రాయబడినవి. రెండవ భాగమందు ముఖ్యముగా గడువు నాటలు ఎన్నెన్ని విధముల నాడవచ్చునో యుదాహరించి యున్నారు.

ఈ చతురంగపు టాటను నేర్చుకొన దలచిన వారు, ఆట దెలిసిన వారితోడనే యాడి నేర్చుకొన వలయును. కొంత యనుభవము పొందిన వారికీ గ్రంథము చాల సహాయకారి.

ఈ గ్రంథమందు అచ్చటచ్చట ఇంగ్లీషు ఆటకును, మన ఆటకును భేదము గ్రంథకర్తగారు చూపించి యున్నారు. కాయలపేరు లెట్లు భేదించెనో, నేటి కాలమందది వారిచే నెట్లాడబడుచున్నదో, దీని పూర్వపు చరిత్ర యెట్టిదో, యీ యాట విషయమైన వాఙ్మయము (Bibliography) యెట్టిదో యిట్టి విషయములను జేర్చియుండిన మేలు.

గ్రంథకర్తగారి యీ ప్రయత్నము చాల ప్రశంసనీయము. ఈ యాటయందు ప్రీతిగలవారీ గ్రంథము నవశ్యము చూడ వలయును.

భారతస్త్రీల ఆచారములు

రామాయణ మహాభారత కాలమున స్త్రీలకు వివాహము ౧౫ సంవత్సరములకు జరుగుచుండుట అరుదు. సామాన్యము వివాహయోగ్యకాలము ౧౪ వ సంవత్సరము నుండి ౧౬ వ సంవత్సరము వఱకుండెను. చిత్ర, సుభద్ర, సావిత్రి, సునంద, దేవయాని, శకుంతల మొదలగు రాజకన్యలకీ వయస్సునందే వివాహములు జరిగినవి. ఆకాలమున కన్యలకు యుక్తవయస్సు వచ్చిన పిమ్మటనే వివాహము చేయుటయేగాక తగిన భర్త లభింపనిచో అవివాహితలై యుండుచుండెను. ఇట్టి కన్యలను సంఘము బహిష్కరించ లేదు. వారు గౌరవింపబడుచుండిరి. ఆకాలమున వివాహము జేసికొనుటకు మతమే కాని, సంఘమే కాని బలాత్కరించకుండెను. కాని యిపుడు కన్య అవివాహితయై యున్న ఆమె తలిదండ్రులు తాము మరణించుట శ్రేయస్కరమని తలంచెదరు. ఇట్టి స్త్రీలు ఆశ్రమముల యందుండి తపస్సు చేయువారు. విధవలు భర్తతో సహగమనము చేయుటకు నిర్బంధింపబడలేదు. వారు అరణ్యము శరణు జొచ్చువారు. కుంతి, అంబాలిక, సత్యవతి మొదలగు వారిందుకు నిదర్శనములు.

రామాయణ మహాభారత కాలమున స్త్రీలకు గోషాలేకుండెను. ఇప్పుడయినను మహారాష్ట్రమునందీ ఆచారము లేదు. రాజకన్యలు ఉద్యానవనములందు హాయిగా తిరుగుచుండిరి. ఋషికన్యలు అరణ్యములయందు యేలాటి నిర్బంధము లేక గ్రుమ్మరుచుండిరి. సావిత్రి భర్త్రన్వేషణమునకై యెన్ని దేశ ప్రదేశములకేగి యెందరినో దర్శించి యుండెనుగదా! సుభద్ర తన చెలికత్తెలతో పర్వతప్రాంతమున తిరుగుచు అర్జునుని వివాహించి యుండెనుకదా! కణ్వమహర్షి శకుంతల కతిథుల సత్కరించుట కాజ్ఞాపించియుండుటచే దుష్యంతుని దర్శింపగలిగెను. రాముని పట్టాభిషేకోత్సవ సందర్భమునను, వనవాసమునుండి తిరిగి అయోధ్యకు వచ్చినపుడును, స్త్రీ పురుషులును నగర వీధుల యందు గుమిగూడియుండిరి. స్త్రీలును, పురుషులును, షికారుకు పోవుచుండినట్లు రామాయణమునందు గలదు. దమయంతి నలునికొఱకు అడవులయందు వెతకియుండలేదా. పై విషయములను బట్టిచూచిన ఆకాలమున గోషాలేకుండుటయే గాక స్త్రీలు యుత్సవముల సందర్భమున బహిరంగమున తిరుగుటకు అనుమతింపబడి యుండెను

ఇక "అంతఃపురము" గూర్చి విచారించెదము, మహారాష్ట్రమునం దిప్పటికిని గృహమునందు కొంత భాగము స్త్రీల కొఱకు ప్రత్యేకించెదరు. అచటికి పురుషులు పోగూడదని లేదు. ప్రాచీన కాలమున మంత్రులును, క్రొత్తవారును కూడ అంతఃపురముల యందలి రాణులను దర్శించుటకై వెళ్లుచుండినట్లు చెప్పబడియున్నది. అయినను వారు యేదైన ముఖ్య కార్యమున్న పోవువారు.

ఈ సందర్భమున రాముని వాక్యములు తెలిసికొనదగును. విభీషణుడు సీతను పల్లకియందునెక్కించుకొని రామునికడకు దెచ్చెను. అపుడు రాముడు, "స్త్రీలను వస్త్రాదే కాని, కోటగోడలే కాని కాపాడజాలవు. వారి సత్ప్రవర్తనమే వారిని రక్షించును."

మహారాష్ట్రమునందు ప్రాచీన కాలపు నాటి పద్ధతియే ఆచరణయందు గలదు. ఈ దేశమిందువలననే వీరమాతలగన్నది. జిజాబాయి, తారాబాయి, లక్ష్మీబాయి అహల్యాబాయి మొదలగువారు చరిత్రప్రసిద్ధములే కదా!

---

౫ వ శ్రీకృష్ణ జయంత్యోత్సవము

దక్షిణ హైద్రాబాదు యాదవ మహాజన సమాజ పక్షమున పూర్వము వలెనే శ్రీకృష్ణ జయంత్యోత్సవము అత్యుత్సాహముతో [illegible] కాలక్షేపములతో మిగుల [illegible] సికిందరాబాదులో నున్న [illegible] వారి [illegible] భవనమున నిర్వహింప బడినది. భవన ప్రవేశ ద్వారమునను లోపలను వివిధ పతాకములతో నేత్రానందకరముగ నుండెను. శ్రావణ బ॥ అష్టమి శనివారము ౨౦-౮-౨౨ రాత్రి ౧౨ గంటలకు భగవంతుని యొక్క జన్మ కథను శ్రీమాన్ [illegible] ఆచార్యుల వారు మృదు మధురముగా పురాణపఠనము గావించిరి. తదుపరి భజనాది కాలక్షేపములతో నాటి కార్యక్రమము ముగిసెను.

రెండవ రోజు ఆదివారము సాయంత్రము మూడు గంటలకు స్వామి నూరేగించుచు ౨,౦౦౦ మందిగల జనంబుతో [illegible] శ్రీకృష్ణ భగవానుకీ జై [illegible] యుత్సాహములతో రాత్రి ౧౧ గంటలకు తిరిగి భవన ప్రవేశము జరిగెను. ఊరేగింపులో [illegible] యాదవ భజన మండలి వారిని, కర్రలు, [illegible] పూర్వపు భీమాది వీరులను [illegible] యాదవ సోదరులు, ఈ సమయమున [illegible] నభినందింప నున్నారము [illegible] సోదరు [illegible] వలెనే సాము గరిడీలయందు పరిశ్రమ జేసి యున్న దేశమునకు పూర్వపు ఔన్నత్యమును మరల కలిగింతురు గాక.

సోమవారము రాత్రి కార్యక్రమ ప్రకారము [illegible] భజనయై యుండెను [illegible] స్వామి శ్రీయుత నారాయణ దాసుగారి శిష్యులును [illegible] యాదవ కులాంకురుడగు శ్రీయుత [illegible] గారి కుమారుడగు [illegible] వారి [illegible] ఉపాఖ్యానము హరికథా కాలక్షేపము గావించిరి. అటనున్న యాదవ సోదరులలో నిదియొక గొప్ప సంచలనము కలిగించె ననుటలో అతిశయోక్తి లేదు. వెర్రిగొల్లయని వాడుకొనబడు మనలో నిట్టి యపూర్వులు బయలు వెడలుట మనమట్టి నామంబుల కనర్హులమని చెప్పుట యేకాక, పరిశ్రమ చేత నెందరు మహనీయులు యిట్టివారు బయలు దేరగలరో యాదవ సోదరులందరు గమనింతురు గాక! వారి యపూర్వ గానకథా లహరిలో నోలలాడి, శ్రోతలు, తిరిగి హరికథ నాలకింపుటకు కుతూహలపడ, కార్యనిర్వాహకులు, బుధవారం రాత్రి "శ్రీ రుక్మిణీ కల్యాణము" హరికథ గావించి వారికి సువర్ణ పతకము, బహూకరించిరి. మరునాడు గురువారముదయమున పునః పూజయు విసర్జనము గావించిరి. ఈ ౫ రోజులును భగవత్పూజయందును భోగము నివేదనకు సహకార్యుల యందును, కొలది ప్రతి ఫలమునకే మిగుల పాటుబడిన శ్రీమాన్ రంగాచార్యులు మిగుల వందనీయులు. ఈ ౫ రోజులును భవనమును, సుచితముగా భగవత్పూజాదులు, వినియోగించుట కొసగిన శ్రీయుత [illegible] గారికి సమాజ పక్షమున అనేక కృతజ్ఞతా వందనములు. [illegible] శ్రీయుత [illegible] కృష్ణారావు గారికిని [illegible] కృతజ్ఞతా వందనములు [illegible]

వ్యవహారములలో నాకెంతయు శ్రీయుత [illegible] సీతారామయ్యగారు మిగుల శ్రమపడి [illegible] లో నున్న తన భార్యను మదనపల్లిలోనుంచి ప్రత్యేకముగ జయంతికై [illegible] సమాజ పక్షమున కార్యములెల్ల జయప్రదముగ నిర్వహించిరి. ఈ స్వార్థత్యాగికి, యా కృష్ణ పరమాత్ముడే సాయపడి యాతని, యాతని కుటుంబమును రక్షించుగాక. జయంత్యుత్సవమునందు పాల్గొని జయప్రదముగ నిర్వహించిన శ్రీయుతులు చౌదరి గల్లిబోయిన నాగయ్య యాదవ గారికిని జాగీరుదారులగు సాకె వెంకట రామరాజు యాదవ గారికిని, చెన్నాల వెంకటస్వామి యాదవ గారికిని, కె. లక్ష్మి నరసయ్య యాదవ గారికిని, నాగపల్లి వెంకయ్య నర్సయ్య యాదవ గారికిని, తదితర దక్షిణ హైద్రాబాదు యాదవ బృందము వారికిని, సమాజ పక్షమున అనేక కృతజ్ఞతా వందనములు.

ఇట్లు
పోలా వీరయ్య యాదవ
గౌ॥ కార్యదర్శి,
హైదర్ కోట వీధి సికింద్రాబాద్

సులోచనములు.



మన దేశమునకు మొదటే అలంకారవస్తువేది. ఈ సంగతి మీకెఱుకైన మొదటిగనే ఆత్మీయ వే వస్తువు రోగనివారణకై దృష్టి నివారణకై వాడుచుట తమతమ యెల్లరులకు విదితమే గదా

అవి నీమాకువ్యక్తికంత కాతుకు భూతమో ఆలోచించితిరా! వృద్ధకన్నుల నొప్పి రోగముండి నను చాల్యారము నందెవరుండి అరిష్టారగ నలిసి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగము అను నిమ్మళించు మందు యెద్ది! ఈ రోగముల దూ రుమాపు పరిక నంహిలో చెప్పిన శాస్త్రోక్త ప్రకా రము సులోచనములు మా వద్ద ప్రజారోగ్యతో దొరుకును.

రాయల్ సులోచనముల కంపెని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగింపుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క హైదరాబాదు మంచి మిఠాయి ప్రసిద్ధిపొందిన, మేలైన, మంచి సువాసనగల, అన్నరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంటు—గిద్వానీ వార్జ
౨౦౧౫ తారాబాగు సికింద్రాబాదు (దక్కన్)
జగత్ప్రసిద్ధి కెంచినది .... చేయబడినది.

వెంటిర్రిహైన్

క్లోరోహైడ, కాంఫర్ బోరిక్ కన్న మేలైనది.

నరములనొప్పి, ఉబ్బసము వాయువులకును, పేగుల నొప్పులకు, కనుబొమ్మలకును అజీర్ణమున కును, విరేచనము, శిరోవ్యాధులకు వాడగానే యుపయోగించిన చాల మేలు చేయును పిన్న పెద్ద వృద్ధులకు వాడవచ్చును.

అన్ని హోటళ్లలో లభించును. మా ఏజంట్ల వద్దనూ దొరకును.

స్లెగ్గ అండ్ కో
హైదరాబాదు.

పోలు డిస్ట్రిబ్యూటర్సు—
జె. పాస్తు అండ్ కో
కెమిస్ట్సు, సికింద్రాబాదు.



టమాటా

పలువిధములైన ఉల్లి, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలు కోల్, బంగాళాదుంప, బటాని, టమాట యింక ఇతర కూరగాయ, పుష్ప విత్తనములు మరియు మొలక లమ్మకము తోటలు వేయు విధములు తెలుపుటకు వృక్షముల గూర్చి సలహాలిచ్చుటకు వెలలు తెలుపు పట్టిక ఉచితము

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్)
తోటపనిపనుల నిపుణుడు
డాయినర్ హార్టికల్చరల్ ఇన్స్టిట్యూట్,
ముణిసిపల్ ఆఫీసు సమీపమున,
౧౭౬. జేమ్స్ స్ట్రీటు, సికింద్రాబాదు

విండిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ పీఠిక	,,	0-1-0
హరిణాలు (చిత్రకథలు)	,,	1-0-0

మునుగంటి వెంకటసుబ్బయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం).

R. & Co.,
Residency Bazars,
Hyderabad Dn.

All electrical works done by expert electrician A. I. Fraser.

Wiring Contractors.

Rewinding A.C. & D.C. Motor Ceiling Fans. Motor Cars Dynamo Armatures, Wiring for any make of cars

Batteries charging day and night, Batteries repairs undertaken and also replacing plates and separators

Motor repairing, Overhauling and painting are also undertaken.

WE STOCK

Royal Card tyres and tubes at best discounts.

We earnestly solicite your enquiries especially for articles mentioned on these sides.

We undertake to satisfy you.

ప్లేటు కాబినెట్సు

మాచెంత నూతన విధముగ కేసులు కల రూపాయికి. పెద్ద కారీయములకై ముద్రించిన కొత్త రూపాయిల్ను తులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. మా ప్రతి ఖరుగు కై తగిన ప్రశ్నలకోటు దారుల ఆహ్వానించి చెపుతాము.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపుబజారు, హైద్రాబాదు (దక్కన్)

ఉద్గ్రంథము!　　తగ్గింపు వెల!!　　మంచిలాభము!!

పూర్వగాథాలహరి

కర్త—వేమూరి శ్రీనివాసరావు (బి. ఎ. బి. ఎల్.) గారు

హిందూ పవిత్ర గ్రంథములగు ఇతిహాసములలో, అష్టాదశ పురాణములలో, ఉపనిషత్తులలో చెప్పబడిన మహా ఋషులు, మునులు, రాజులు, ఆచార్యులు, ధర్మప్రవక్తలు, వేదాంతులు, సాధ్వీమణులు మొదలగు నానావిధ స్త్రీ పురుషులను గూర్చి, సవిస్తరముగను, సులభముగను తెలుపు ప్రమాణ గ్రంథము అకారాదిగ రచింపబడినది. ఒకానొక పురుషుని గూర్చి గాని, స్త్రీని గూర్చి గాని వివిధ పురాణములలో గల భేదము చక్కగ నిరూపింపబడినది. .... బహు గ్రంథపఠనము అగును ...... ఈ యొక్క గ్రంథపఠనము ...... ఆంధ్ర భాషయందిట్టి పుస్తకము యొక్కటియే. స్త్రీలు, పురుషులు, పండితులు ...... తెలుగు ...... గ్రంథాలయము ...... కొనదగినది ...... రెండు. ...... వెల ...... రూ॥ ౨—౦—౦ లు. ...... చిరునామా —

వి. రామచంద్రరావు
.... హైద్రాబాదు (దక్కన్)

అమృతాంజనము.

అన్ని నొప్పులకు వజ్రాయుధము.

చిక్కని డబ్బీ సీసా ... ౧కి
రు. ౦-౧౦-౦

పెద్ద డబ్బీలు ... రు ౬-౮-౦

అమృతాంజనము డిపో
౬, ౨ తంబుచెట్టివీధి. మద్రాసు.
౧౧౯ పెరిన్ రోడ్డు, బొంబాయి

ప్రభుత్వావసరములు పూర్తిచేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టనందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా వంటి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువ వతే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని నిరూపణకే తేటపడును. అందులను ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియున్ను, తక్కువ వ్యయమునకే వినియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car . . .
Dodge Brothers Touring Car . . . . .
Graham Brothers 1-Ton Chassis . . . .
Graham Brothers 1½-Ton Chassis . . . .
Delivered

బొంబాయి సైకిలు ఏజెన్సీ అండు మోటారు డిపో.
౧-౨, ౫౯, జేమ్సు స్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్).

టెలి [illegible] టెలిఫోను నం. [illegible]

DODGE BROTHERS COMMERCIAL CARS

REG No N. 45. EG No M 2185

గోలకొండ పత్రిక.
ట్రూప్‌బజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

STAMP.

P nted and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazar, Hyderabad Dn